
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 5 జూన్ 2023
5
తిరుపతి



ఏరువాకకు ఏకరువే..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రతి ఏరువాక పౌర్ణమి నాటికి రైతులకు పనిముట్లు, విత్తనాలు, ఎరువులు అన్ని అందించే వారు కానీ, జగన్ ప్రభుత్వం వచ్చాక రైతులు ఏకరువు పెట్టడం తప్ప మిగిలిందేమీ లేదని టీడీపీ నాయకులు విమర్శించారు. ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతు బాగుపడాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతి నాయుడు, రెడ్డివారి గురువారెడ్డి, దసరాధచారి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చెంచయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో టిడిపి నాయకులు

మన రైళ్లకు కవచ్ కావాల్సిందే..!

- రైల్వే భద్రతకు ఇది మంచి మార్గం
- రైల్వే స్టేషన్లో సిగ్నల్ వ్యవస్థ పటిష్టమేనా..?
- గతంలో పలు ప్రమాదాలు కవచ్ వ్యవస్థతో నివారించినట్లు చెబుతున్న నిపుణులు



ప్రజాశక్తి- తిరుపతి టౌన్:

ఒడిస్సా రైలు ఘోరప్రమాదం యావత్తు భారతదేశం విషాదంలో ముంచేసింది. ఈ ఘటంతో పలు రైల్వేస్టేషన్లో సిగ్నల్ వ్యవస్థపై ఆందోళన వ్యక్తం అవుతుంది. అయితే కవచ్ పేరుతో రైల్వేశాఖ తీసుకువచ్చిన యాంటీ కోలిజన్ వ్యవస్థ ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు అని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. డేంజర్ సిగ్నల్‌ను పట్టించుకోకుండా లోకో పైలట్ రైలు ముందుకు తీసుకెళ్లినప్పుడు ఈ కవచ్ వ్యవస్థలో ఆటోమేటిక్‌గా బ్రేకులు పడతాయి. రైలు పట్టాలు బాగా లేనప్పుడు, సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు, ఎదురెదురుగా రైళ్లు వస్తున్నప్పుడు కూడా కవచ్, గుర్తించి రైళ్ల ఢీకొనడం ఆపుతుంది. అత్యంత కీలకమైన ఈ వ్యవస్థను అన్ని మార్గంలో అమలు చేయడం వల్ల ప్రమాదాలు నివారించే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతి మీదుగా అనేక సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు, ఫాస్ట్ రైళ్లు నడుస్తున్నాయి. తిరుపతి మీ దగ్గర రోజుకు 80 రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. ముఖ్యంగా చిత్తూరు తిరుపతి మీదుగా కాచిగూడ వెళ్ళు వెంకటాద్రి, తిరుపతి మీదుగా గుంతకల్లు హైదరాబాద్ వెళ్ళు రాయలసీమ ఎక్స్‌ప్రెస్, తిరుపతి ముంబై, తిరుపతి ఢిల్లీ, తిరుపతి బెంగళూరు, తిరుపతి హౌరా, తిరుపతి కలకత్తా మీదుగా పలు రైళ్లు రోజు ఈ మార్గంలో వెళ్తాయి.

దేశంలోని ప్రధాన నగరాలతో పాటు వివిధ ప్రాంతాలకు ఈ రైలు మార్గాల గుండా రోజువారి, వారపు రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. రోజుకు వందల రైలు రాకపోకలు సాగిస్తున్నాయి. రేణిగుంట జంక్షన్‌లో అనేక రైళ్లు వెళుతున్నాయి. ప్రతి స్టేషన్లో ఆఫ్‌లైన్, డౌన్‌లైన్ వీటికి అనుబంధంగా రెండు లూప్ లైన్లు కలిపి నాలుగు రైల్వే లైన్లు ఉంటాయి. ఏ లైన్‌లో ఏ రైలు పంపించాలో సిగ్నల్ వ్యవస్థ ఎంతో కీలకం. ఈ సిగ్నల్ వ్యవస్థ నిర్వహణలో రైల్వేశాఖ అత్యంత ముఖ్యమని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

ఈ సిగ్నల్ వ్యవస్థలో ఏ చిన్నపాటి నిర్లక్ష్యం జరిగిన ప్రమాదాలు తప్పవు. ఒడిస్సా ఘోర రైలు ప్రమాదం నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో సిగ్నల్ వ్యవస్థ నిర్వహణ తీరుపై దష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా తిరుపతి నుంచి సికింద్రాబాద్ నూతనంగా వేసిన వందే భారత్ సూపర్ ఫాస్ట్ ట్రైన్ గంటకు 100 కిలోమీటర్ల స్పీడు వెళ్తుందని ప్రయాణికులు అంటున్నారు. అయితే ఈ రైలుకు కవచ్ వ్యవస్థ ఉందా లేదా అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

ప్రమాదాల నివారణకు కవచ్.....

రైలు ప్రమాదాలు నివారణకు కవచ పేరుతో యాంటీ కొలిజేన్ వ్యవస్థను రైల్వేశాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇది ప్రమాదాలు నివారణకు కవచంలా పనిచేస్తుందని రైల్వే భద్రతా నిపుణులు అంటున్నారు. డేంజర్ సిగ్నల్‌ను పట్టించుకోకుండా లోకో పైలట్ అలాగే రైలును తీసుకెళుతుంటే ఇక ఆటోమేటిక్‌గా బ్రేకులు పడతాయి.



కవచ్ వ్యవస్థ ఉంటే ఎదురెదురుగా వస్తున్న రైళ్లు బ్రేక్ పడి ఆగిపోతాయి

రైలు పట్టాలు బాగా లేనప్పుడు, సాంకేతిక సమస్యలు వచ్చినప్పుడు, ఎదురెదురుగా రైళ్లు వస్తున్నప్పుడు, గుర్తించి కవచ్ ఆపుతుంది. దీంతో రైలు ఢీకొనే ప్రమాదాలను వివరించవచ్చు. అయితే అత్యంత కీలకమైన కావచ్ దేశంలో కొన్ని మార్గాల్లో మాత్రమే అందుబాటులో తెచ్చారు. గుంతకల్ డివిజన్ పరిధిలో ఎంతో కీలకమైన చెన్నై ముంబై వయా రేణిగుంట తిరుపతి వంటి ప్రాంతాల్లో కవచ్ వ్యవస్థ ఈమార్గాల్లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఒరిస్సా రైలు ప్రమాదం దుర్ఘటనను చూసిన ఇవి మార్గాల్లో కూడా కవచ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. రైల్వేశాఖ లైన్ల, విద్యుద్దీకరణ, రైళ్ల సామర్థ్యం పెంచుతుంది. ఇది అభినందించాల్సిన అంశమే. ఇదే క్రమంలో బ్రే సింగ్ సామర్థ్యం, సిబ్బంది సామర్థ్యం కూడా పెంచాల్సిన అవసరం ఉంది. దేశవ్యాప్తంగా 3.12 లక్షల రైల్వేలో ఖాళీలు భర్తీ చేయాల్సిన అవసరం ఉంది.

సిగ్నల్ వ్యవస్థ నిర్వహణ ఇలా....

సిగ్నల్ వేస్తా జోనల్ పరిధిలోని ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేటర్ మేనేజర్ పర్యవేక్షణలో పనిచేస్తుంది. డివిజన్ స్థాయిలో సీనియర్ డివిజనల్ ఆపరేషన్ మేనేజర్, ఆయన దిగువన డివిజనల్ ఆపరేషన్ మేనేజర్, (డిఎంఓ కోచింగ్), డివిజనల్ ఆపరేషన్ మేనేజర్ (డిఎంఓ గూడ్స్), వారి దిగువ ఏవోఎం కోచ్, ఏవోఎం గూడ్స్ ఉంటారు. ప్రతి రైల్వేస్టేషన్లో డిప్యూటీ స్టేషన్స్ సూపరింటెండెంట్ సిగ్నల్ వ్యవస్థను నిర్వహిస్తారు. స్టేషన్లో సిగ్నల్ వ్యవస్థ నిర్వహించే డిప్యూటీ స్టేషన్ సూపరింటెండెంట్లు డివిజన్‌స్థాయి సీనియర్ డివిజనల్ ఆపరేషన్ మేనేజర్లు పరవేక్షణలో పనిచేస్తారు. తిరుపతి, చిత్తూరు, రేణిగుంట, రైల్వేస్టేషన్ మినహా సిగ్నల్ వ్యవస్థ గుంతకల్ డివిజన్ పరిధిలో ఉంటుంది. ఈక్రమంలో ఎక్కడ నిర్లక్ష్యం జరిగినా రైలు ప్రమాదాలను గురి అయ్యే అవకాశం ఉంది.

గతంలో అనేక ప్రమాదాలు...

గతంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ కడప మార్గంలో పట్టాలు తప్పడం జరిగింది. నలుగు సంవత్సరాల తిరుపతి నుంచి విశాఖపట్నం వెళ్లే తిరుమల ఎక్స్ప్రెస్ కూడా శ్రీకాళహస్తి వద్ద ప్రమాదాలకు గురైన విషయం తెలిసిందే. అప్పుడప్పుడు అనేక రైలు పట్టాలు తప్పడం జరిగింది.

శ్రీవారి భక్తులకు అండగా టీటీడీ

- ఘాట్ రోడ్డు ప్రమాదాలపై సమగ్ర దర్యాప్తు
- డయల్ యువర్ ఈఓలో ధర్మారెడ్డి



ప్రజాశక్తి- తిరుమల:తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల భద్రత కోసం ఘాట్ రోడ్ల ప్రయాణంలో ప్రమాదాల నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేశామని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. టీటీడీ చరిత్రలో తొలిసారిగా అధికారులు, ఉద్యోగులందరూ సుందర తిరుమల-శుద్ధ తిరుమల పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారని చెప్పారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో ఆదివారం డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వేసవి సెలవుల్లో తిరుమల శ్రీవారి దర్శనార్థం విశేషంగా విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంతో సేవలందిస్తున్నాయి. 'ఇందుకోసం జూలై 15వ తేదీ వరకు శుక్ర, శని, ఆదివారాల్లో విఐపి బ్రేక్ దర్శనాలను ప్రొటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశాం. సుప్రభాత సేవ విచక్షణ కోటా రద్దు చేశాం. తద్వారా ఎక్కువ మంది సామాన్య భక్తులు శ్రీవారిని దర్శించుకోగలుగుతున్నారు. టీటీడీ సిబ్బందితోపాటు శ్రీవారి సేవకులు, ఇతర విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు చక్కటి సేవలు అందిస్తున్నారు. తిరుమలలో ఎక్కువ రద్దీ ఉన్న సమయంలో టోకెన్ లేకుండా దర్శనానికి వచ్చిన భక్తులు శ్రీవారి దర్శనం కోసం దాదాపు 2రోజుల పాటు వేచి ఉండాల్సి వస్తుంది. అటువంటి సమయంలో భక్తులు ఓపికతో ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అని ఈవో తెలిపారు.

'తిరుమల భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు రాష్ట్ర హోంశాఖ ప్రధాన కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులు తిరుమలలో రెండు రోజులపాటు భద్రతాపరమైన అంశాలపై సమీక్ష నిర్వహించారు. తద్వారా భక్తుల భద్రతకు పెద్దపీట వేస్తున్నాము. నెల రోజుల్లో 15,441 మంది రెగ్యులర్ ఉద్యోగులు, 13,351 మంది కార్పొరేషన్ సిబ్బంది, 6 వేల మందికి పైగా శ్రీవారి సేవకులు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, కలెక్టరేట్, పోలీస్, న్యాయశాఖ అధికారులు తిరుమలలోని పలు ప్రాంతాలు, రెండు ఘాట్ రోడ్లు, రెండు నడక దార్లలో పారిశుధ్య విధుల్లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మే 13వ తేదీన సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి.రమణ సైతం తిరుమల క్షేత్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే బహత్తరమైన కార్యక్రమంలో పాల్గొని ఎంతో మందికి స్ఫూర్తినిచ్చారు' అని తెలిపారు.

అధైర్యపడొద్దు..అండగా ఉంటాం

'తిరుమల ఘాట్‌రోడ్లలో ఇటీవల డ్రైవర్ల నిర్లక్ష్యం, వాహనాల కండీషన్ బాగా లేనందు వల్ల కొన్ని ప్రమాదాలు జరిగాయి. ప్రమాదాల నివారణకు జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేశాము. ట్యాక్సీ డ్రైవర్లు, వాహనదార్లు డ్రైవింగ్ చేసే సమయంలో టీటీడీ నిర్ణయించిన వేగం మేరకే నిదానంగా ప్రయాణించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడకుండా, మలుపుల వద్ద పరిమిత వేగంతో, ఓవర్ టేక్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలి' అని కోరారు.

శ్రీ పద్మావతి హదయాలయంలో 20నెలల వ్యవధిలోనే 1450 మంది చిన్నారులకు ఉచితంగా గుండె అపరేషన్లు నిర్వహించారు. క్లిష్టమైన గుండె అపరేషన్లు కూడా ఆరోగ్య శ్రీ లేదా ఆయుష్మాన్ భారత్ స్కీంల కింద, ప్రాణదానం ట్రస్టు సహకారంతో నిర్వహిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు కూడా ఈ సదుపాయాన్ని ఉపయోగించుకుంటున్నారు. మూడు గుండెమార్పిడి ఆపరేషన్లు కూడా విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. 'టీటీడీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంత మంది వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా నిరుద్యోగులను మోసం చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తుల మీద ఐటి విభాగం ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. నిరుద్యోగులు ఇలాంటి ప్రకటనలు నమ్మి మోస పోవద్దు' అని ఈవో ధర్మారెడ్డి భక్తులను కోరారు.

మే నెలలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 23.38 లక్షలుకాగా, హుండీ కానుకలు రూ.109.99 కోట్లు ఆదాయం లభించిందని తెలిపారు. విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య ఒక కోటి 6 లక్షలు కాగా, అన్నప్రసాదం స్వీకరించిన భక్తుల సంఖ్య 56.30 లక్షలు. తలనీలాలు సమర్పించిన భక్తుల సంఖ్య 11 లక్షలు అని తెలిపారు.

ఐఐఎంకు 11 మంది కౌటిల్య విద్యార్థుల ఎంపిక



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ కళాశాలల్లో ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థుల తుది జాబితాను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో తిరుపతి ఎమ్మార్‌పల్లి సర్కిల్లోని కౌటిల్య సంస్థలో క్యాట్, లాంగ్ టర్మ్ శిక్షణ తీసుకున్న 11మంది విద్యార్థులు ప్రవేశాలు పొంది సత్తాచాటారని డైరెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. రెడ్డెప్పగారి కేతన్ 99.62 పర్సంటైల్ (ఐఐఎం, లక్నో) అముజూరు మహేశ్వర్ 99.39 (ఐఐఎం, అహ్మదాబాద్), కరణం చందన 98.56 (ఐఐఎం, బెంగళూరు)లో ప్రవేశాలు సాధించారని వివరించారు. టి.భార్గవి 97.94, దొండపాటి తన్మయి 96.62, దాసరి మురారిరెడ్డి, హర్షవర్ధన్ వర్మ (ఐఐఎం, అమతసర్), జి.ధీరజ్ కుమార్ అడ్మిషన్స్ లభించాయని తెలిపారు. మరో 10మంది విద్యార్థులు ఇండియాలోని టాప్ బిజినెస్ స్కూళ్లలో ప్రవేశాలు సాధించారని పేర్కొన్నారు.

రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అక్రమాలపై

సమగ్ర విచారణ నిర్వహించాలి : సిపిఎం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గత కొన్నేళ్లుగా జరిగిన లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిబంధనలకు విరుద్ధంగా పలు రిజిస్ట్రేషన్లు జరిగాయని నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు వేసి రిజిస్ట్రేషన్లు చేపట్టారని మీడియాలో పలు వార్తలు వచ్చాయని గుర్తు చేశారు. తిరుపతి అర్బన్ పరిధిలో కోట్లాది రూపాయల విలువచేసే ఐదు ఎకరాల మఠం భూమిని ప్లాట్లు వేసి 34 రిజిస్ట్రేషన్లు చేశారని వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఏళ్ల తరబడి జిల్లాలో పాతుకుపోయిన అధికారులు, సిబ్బంది వారి ఆస్తులపై పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని కోరారు. తిరుపతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో దామినేడు భూములకు సంబంధించి రికార్డులను చించి వేశారని, కొందరు రాజకీయ నేతలకు అనుకూలంగా అధికారులు వ్యవహరించారని వస్తున్న వార్తలపై సంబంధిత అధికారులు ప్రకటన చేయాలని కోరారు. బాధ్యులైన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోకుండా బదిలీలతో సరిపెట్టడం సమంజసం కాదని అన్నారు. చిన్నవారిపై చర్యలు తీసుకోవడం, నేరానికి కేంద్రంగా వ్యవహరించిన వారిని బదిలీ చేయటం సమంజసం కాదని, తక్షణం దీనిపై ప్రకటన చేయాలని నాగరాజు కోరారు.


వైభవంగా ముగిసిన జ్యేష్ఠాభిషేకం

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం ఆదివారం ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయదేవేరులతో కలిసి శ్రీమలయప్పస్వామివారు బంగారు కవచంలో పునఃదర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్ఠాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు. ఈసందర్భంగా ఉదయం శ్రీమలయప్ప స్వామివారు ఉభయనాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. శ్రీమలయప్ప స్వామివారికి, దేవేరులకు స్నపన తిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సహస్ర దీపాలంకార సేవలో స్వామి, అమ్మవార్లు బంగారు కవచంలో దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈవో ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.

భూముల 'రీ సర్వే' ఓ చారిత్రాత్మకం

పైసా ఖర్చు లేకుండా రైతుకు 'ఎల్పీఎం' : శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు

ఇంటర్వ్యూ



శ్రీకాళహస్తి ఆర్డీఓ రామారావు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి

భూముల రీసర్వే కార్యక్రమం ఓ చారిత్రాత్మక ఘట్టమనీ, పైసా ఖర్చు లేకుండా రైతుకు ఎల్పీఎం (ల్యాండ్ పార్శల్ మ్యాప్) అందివ్వబడుతుందని శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సిహెచ్ రామారావు అన్నారు. బ్రిటిష్ పాలన తర్వాత రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న భూముల రీసర్వే కార్యక్రమాన్ని ప్రతిరైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భూముల రీసర్వే సందర్భంగా ఆదివారం ఆయన తనను కలిసిన ప్రజాశక్తితో మాట్లాడారు. భూముల రీసర్వే కార్యక్రమం దేశంలో మరెక్కడా లేనివిధంగా ఆంధ్ర రాష్ట్రంలో చేపట్టడం సువర్ణ అక్షరాలతో లిఖించదగిందన్నారు. వందేళ్ళకు మునుపు బ్రిటిష్ కాలంలో భూముల రీసర్వే కార్యక్రమం చేపట్టినట్లుగా చరిత్ర చెబుతోందనీ, స్వాతంత్రం వచ్చాక అక్కడక్కడ భూముల రి సర్వే జరిగినా నామమాత్రంగానే ముగించారని వెల్లడించారు. అయితే ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం రైతుకు మేలు చేకూర్చేలా భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ప్రస్తుతం శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ కార్యాలయం పరిధిలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో తొలివిడతగా భూముల రీసర్వే కార్యక్రమం ప్రారంభమైందని చెప్పారు. భూముల రీసర్వే వల్ల రైతుకు పైసా ఖర్చు లేకుండా ల్యాండ్ పార్సల్మ్యాప్ (ఎల్పీఎం) నంబర్లు అందజేయనున్నట్లు తెలిపారు. సంవత్సరాలు గడిచే కొద్దీ భూముల సారూప్యత, సర్వే నంబర్లు మారిపోయాయనీ, ఒకే సర్వే నంబర్‌పై ఇద్దరు, ముగ్గురికి పట్టాలు జారీ చేసిన సందర్భాలు అనేకం చోటు చేసుకున్నాయని వివరించారు. వీటన్నిటికీ భూముల రీసర్వే ద్వారా చెక్ పెడుతున్నట్లు విశదీకరించారు. తొలుత డ్రోన్ల సాయంతో ఫీల్డ్ ఇమేజ్లు తీయడం జరుగుతుందనీ, వాటిని గూగుల్ మ్యాప్‌కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. చివరగా సర్వేయర్లు నేరుగా పొలాలను పరిశీలించి హద్దుల నిర్ధారణ (గ్రౌండ్ ట్రూతింగ్) చేస్తారని చెప్పారు. హద్దుల నిర్ధారణలో రైతుల నుంచి ఎలాంటి ఆక్షేపణలు లేకుంటే వారికి ఎల్పిఎం నెంబర్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రంలో భూముల రీసర్వే కార్యక్రమం పూర్తి అయిన తదనంతరం సర్వే నంబర్లన్న మాటే వినపడదనీ, ఎల్పిఎం నంబర్లతోటే భూలావాదేవీలు జరుగుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీసర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

'వన్నెకుల పక్షపాతి బియ్యపు'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: అగ్నికుల వన్నె క్షత్రియుల పక్షపాతి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అనీ, నియోజవర్గంలో వన్నె కులస్తులు అలంకరించిన పదవులే అందుకు నిదర్శనమని శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్ఞానాంబ వారి మధు రెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు ఆవరణలో మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సమక్షంలో ఛైర్మన్‌గా మధురెడ్డి, తగ్గిన సభ్యులు ప్రమాణం చేశారు. టిడిపి హయంలో వన్నెకులస్తులకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదనీ, వైసీపీ పాలనలో మా వర్గానికి చెందిన డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంకు ఎమ్మెల్సీ పదవీ, నాకు మార్కెట్ ఛైర్మన్ పదవి రావడం గొప్ప విషయం అన్నారు. పలువురు వైసిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులు తార్కికులుగా ఎదగాలి

మాజీ ఐపీఎస్ అమీర్



విద్యార్థులకు పురస్కారాలు అందిస్తున్న షేక్ అమీర్

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి:

'ఎందుకు.. ఏమిటి.. ఎలా..? అని తెలుసుకునే తార్కికులుగా విద్యార్థులు ఎదగాలని మాజీ ఐపిఎస్ అధికారి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు షేక్ అమీర్ అభిప్రాయపడ్డారు. శాస్త్రవిజ్ఞానాన్ని ప్రజలకు చేరవేసే గురుతర బాధ్యతను కూడా నేటితరం విద్యార్థులు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట నియోజకవర్గాల పరిధిలో పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వేదికగా ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఐపిఎస్ అధికారి అమీర్ మాట్లాడుతూ ప్రశ్నించేతత్వం అలవడప్పుడే, సమాధానం రాబట్టుకునే ఆస్కారం కలుగుతుందన్నారు. శాస్త్రపరిజ్ఞానాన్ని మూఢ నమ్మకాలను బలపరిచేందుకు కాకుండా మానవాళి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు వినియోగించాలని సూచించారు. ఆ దిశగా జేవీవీ ముందడుగు వేస్తోందనీ, ప్రజాసహకారం కావాలన్నారు. విద్యార్థికి చదువుతో పాటు సామాజిక బాధ్యత అలవడితే పరిపూర్ణమైన వ్యక్తిగా ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని కితాబిచ్చారు. ఏపీజే అబ్దుల్ కలాం, సర్ సివి రామన్‌ను స్ఫూర్తిగా తీసుకుని భావి శాస్త్రవేత్తలుగా ఎదిగి కొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలని ఆకాంక్షించారు. జేవీవీ జిల్లాఅధ్యక్షులు చెంగయ్య, కార్యదర్శి జయరామిరెడ్డి, ఎస్ఎస్ నాయుడు, చెంచయ్య, షరీఫ్, వెంకటకష్ణయ్య, సూర్య ప్రకాష్, మురళి, సుబ్బరామయ్య, విజయ శేఖర్, గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో

ఘనంగా ఉగాది పురస్కారాలు



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారం అందజేశారు. ఆదివారం స్థానిక మహతి ఆడిటోరియంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా దేవస్థానం పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, ఎంఎల్‌సి డాక్టర్ సిఫాయి సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సెక్రెటరీ జనరల్ డాక్టర్ పిపికె రమాచార్యులు, పద్మశ్రీ డాక్టర్ విజయ్ కుమార్‌షా, పద్మశ్రీ ఆదినారాయణ రావు హాజరైనారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పర్వతారోహకురాలు కుమారి పూర్ణ మలావత్, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ, రమాదేవి ఆసుపత్రి అధినేత డాక్టర్ డి.రాధాకష్ణ రెడ్డి, బ్లిస్స్ హోటల్స్ అధినేత మబ్బు సూర్యనారాయణ రెడ్డి, తులసీ నెహ్రూ, అరికపూడి రఘు, ప్రొపెసర్ స్టాన్లీ జయకుమార్ గర్లకు జీవిత సాఫల్య గ్రహితలుగా అవార్డు అందించడంతో పాటు వైద్యరంగంలో సేవలకుగాను డాక్టర్ కీర్తన్ కులకర్ణి, సామాజిక సేవలకు గాను, ఎస్.మునిబాల సుబ్రహ్మణ్యం, కెవి.సత్య నారాయణ, ఎస్.రాజ కుమారి, బి.లక్ష్మీపతి, విద్యారంగంలో డాక్టర్ కె.మాధవి, హాసినా భాను, కళారంగంలో డి.విజయ్ కుమార్, సోము ఉమాపతి, కొండా రవికి ఉగాది పురస్కారాలు అందజేశారు. ఈసందర్భంగా పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి సిటీ ఛాంబర్ వారు జాతీయ స్థాయిలోని మహామహులను గుర్తించి వారిని తిరుపతికి రప్పించి వారికి ఉగాది పురస్కారం అందించినందుకు తిరుపతి వాసిగా సిటీ ఛాంబర్ వారికి రుణపడి ఉన్నానని అన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిఫాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా సిటీ ఛాంబర్ వారి ప్రతి కార్యక్రమంలో పాల్గొనానని, సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో నేడు 1032వ కార్యక్రమానికి ఒక ఎమ్మెల్సీ హోదాలో ముఖ్యఅతిథిగా పాల్గొనడం అదష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఒక వైద్యునిగా సుమారు 200 పైగా వైద్యశిబిరాలను సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో నిర్వహించానని, సిటీ ఛాంబర్ ఉగాది పురస్కారానికి జాతీయ స్థాయిలో ఒక గుర్తింపు ఉన్నదని, వారి భవిష్యత్ కార్యక్రమాలలో కూడా ఒక సభ్యునిగా పాల్గొంటానని తెలియచేశారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీ సెక్రెటరీ జనరల్ డాక్టర్ పిపికె.రమాచార్యులు మాట్లాడుతూ తాను విద్యాభ్యాసం చేసిన తిరుపతి నగరంలో నేడు సిటీ ఛాంబర్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కార కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, జీవిత సాఫల్య గ్రహితలను, ఉగాది పురస్కార గ్రహితలను వారు ఎంచుకున్న విధానం నభూతో న భవిస్యత్ అనే విధంగా ఉన్నదని అన్నారు. ఇటువంటి సన్మాన గ్రహీతలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తారని తెలియచేశారు. సిటీ ఛాంబర్ అధ్యక్షకార్యదర్శులు ఆయుబుఖాన్, షణ్ముగం యాదవ్, కార్యక్రమం ఛైర్మన్ కెఎస్.వాసు అవార్డు గ్రహితలను సభకు పరిచయం చేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షకార్యదర్శులు ఆయుబుఖాన్, షణ్ముగం యాదవ్, కార్యక్రమం ఛైర్మన్ కెఎస్.వాసు, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ స్టాన్లీ జయకుమార్, పిసి.స్వామి, డాక్టర్ కరుణానిధి యువజన విభాగం విశాలాక్షి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ఎంపీడీవోగా పటాన్ రఫీఖాన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి మండలం ఎంపీడీవోగా పటాన్ రఫీ ఖాన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించారు. శ్రీకాళహస్తి మండలం ఎంపీడీవోగా పనిచేసిన ప్రేమ్‌రాజ్ కుమార్ పాలసముద్రం మండలానికి బదిలీపై వెళ్లారు. ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రధానంగా తాగునీరు, విద్యుత్, మౌలిక వసతుల విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా విధులు నిర్వహిస్తామని తెలిపారు.

దేవసేనమ్మ సహకారంతో కల్వర్టు




ప్రజాశక్తి-గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని కరణాల వీధి బాలాజీ నగర్ ప్రాంతవాసులకు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందిగా ఉన్న కల్వర్టు నిర్మాణాన్ని పి.ఎస్.ఆర్ ట్రస్ట్ సహకారంతో పూర్తి చేశారు. కల్వర్టు నిర్మాణానికి ట్రస్ట్ తరపున రూ. 1.50 లక్షలను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ, వైసీపీ నేత శివకుమార్‌రెడ్డి అందించారు. కల్వర్టు నిర్మాణంలో స్థానికులు కొందరు తమవంతు సహకారం అందించారు. ఆదివారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొణకా దేవసేనమ్మ కల్వర్టును ప్రారంభించారు. నాయకులు దేవసేనమ్మను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో నాయకులు సిహెచ్. సాయి, రమణయ్య, స్వరూప్ మల్లికార్జున, ప్రదీప్, కోదండ రామయ్య గోపాల్ యాదవ్, జమళ్ల వాసు, ముని, హషిం, ఇమ్రాన్, మల్లేష్, టి.సాయి, చైతన్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదం బాధాకరం



ప్రజాశక్తి-గూడూరు రూరల్: ఒడిస్సా బాలేశ్వరం వద్ద జరిగిన రైలు ప్రమాదంపై సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ రైల్వే డివిజన్ డి.ఆర్.యు.సి.సి మెంబర్, రొటేరియన్ డాక్టర్ శ్యామసుందరరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. గాయపడి హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్న ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. గూడూరు పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ఎవరైనా కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించి వారి ఆచూకీ తెలియకుంటే స్థానిక రైల్వే స్టేషన్లోని సమాచార కేంద్రం వద్ద సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రయాణికుల కోసం రైల్వే శాఖ గూడూరు నుండి హెల్ప్ లైన్ నెంబర్ ఇచ్చిందని, దాన్ని వినిగించుకోవాలని తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు రూరల్ మండలం ద్వారకానగరానికి చెందిన మొగిలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ గ్రామానికి వెళ్లి కర్మక్రియలు కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

స్నేహితుల అపూర్వ కలయిక..!



ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతి ఎస్వీ హైస్కూల్లో 1978-1979లో పదో తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరిగింది. దాదాపు 43 సంవత్సరాల అనంతరం కలసిన ఈ ఆత్మీయ కలయికలో అలనాటి చిన్న నాటి మిత్రుల ఆనందానికి అవధులు లేవనే చెప్పాలి. చిన్ననాటి మధుర స్మృతులను గుర్తుకు తెచ్చుకుంటూ బాల్యమిత్రులంతా ఆదివారం ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. హిందీ ఉపాధ్యాయులు భాష, లెక్కల ఉపాధ్యాయులు జోగయ్యశర్మ లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. స్థానిక ఎల్ఐసి రోడ్డులోని ఆఫీసర్ క్లబ్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో వూకా విజయ్ కుమార్, దొడ్డారెడ్డి ప్రసన్నకుమార్, అమాస రాజశేఖర్ రెడ్డి ,గుండ్లూరు రమణ, అనేక మంది పూర్వ విద్యార్థులు, డబ్ల్యూఎం. భక్తవత్సలం, టి.చంద్ర మౌళి,ఎంసీ. కృష్ణారెడ్డి, అబ్దుల్ సాహెబ్, రెడ్డప్ప, శ్రీధర్ రాయల్, బాలసుబ్రమణ్యం రమణ, రామ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అపూర్వం.. ఆత్మీయ సమ్మేళనం



ప్రజాశక్తి -కోట: కోట మండలంలోని విద్యానగర్‌లో ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో బీకామ్ 1998-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గూడూరు బైబాస్ ఏ5 కన్వెన్షన్ హాల్ లో కలిశారు. ఇంతకన్నా ఆనందం మరొకటి లేదని అందరూ పూర్వ జ్ఞాపకాలను స్మరించుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. 22 సంవత్సరాల తర్వాత ఒక్కసారిగా కలవడంతో ఒకరినొకరు ప్రేమ, అభిమానం,అనురాగం, ఆప్యాయతలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థుల తెలుగు డిపార్ట్మెంట్ గురువు డాక్టర్ మాలకొండయ్య, పలువురు పూర్వ విద్యార్థులు రాయపనేని కిరణ్, కిశోర్‌కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, తిరుమూరు సుధీర్, రాజశేఖర్, సురేష్, లావణ్య, విజయ, వజ్రమ్మ, లత, వినీల తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వంతోనే అన్నదాతకు ఆదరణ







ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వడమాలపేటలోని పాదిరేడులో రైతులతో కలిసి టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఏరువాక కార్యక్రమంలో భాగంగా చంద్రన్న రైతుల బాధలను అర్థం చేసుకుని ఏటా రైతుకు రూ.20 వేలు నగదు ఇస్తామని ప్రకటించడం, కష్టాలలో కూరుకున్న రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికేనని నగరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ తెలిపారు. నారా లోకేష్ రాయలసీమలో విస్తతంగా పాదయాత్ర చేసి, రైతుల కష్టాలను విని వారిని ఆదుకోవడానికి ఈ ఆర్థికసాయాన్ని ప్రకటించినట్లు గుర్తు చేశారు. చెరుకు, వేరుశనగ, మామిడి రైతుల కష్టాలను గుర్తించి, ఇదే విషయాన్ని చంద్రన్నకు చెప్పడంతో మ్యానిఫెస్టోలో రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి ఏడాదికి రూ.20 వేలు ప్రకటించారని తెలిపారు.

గూడూరు: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడి ఆదేశాల మేరకు మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు గూడూరు మండలం తిప్పవరపాడు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏరువాక కార్యక్రమం నిర్వహించారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. జగన్‌రెడ్డి పాలనలో రైతులందరూ మోస పోయారని..రాష్ట్రంలో నాలుగేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లురాజు, పార్లమెంట్ రైతు కార్యదర్శి దుద్దా రాఘవరెడ్డి, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ముమ్మడి అమరేంద్ర, ఏసుపాక పెంచలయ్య, కోటేశ్వరరావు, రాధాకృష్ణ రెడ్డి, సుధాకర్ నాయుడు, హరికష్ణ నాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురం: రాయిపేడు గ్రామంలో ఆదివారం ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యవేడు టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ హెలెన్ హేమలత పాల్గొని మాట్లాడారు. టీడీపీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఏడాదికి రూ.20 వేలు, మహిళలకు దీపం పథకం కింద మూడు ఉచిత సిలిండర్లు, ఉచిత బస్సు సౌకర్యం, యువతకు నిరుద్యోగ భతి కింద నెలకు రూ.3 వేలు, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు గోపీనాథ్ రెడ్డి, మునస్వామియాదవ్, లక్ష్మీపతిరాజు, మాజీ ఎంపీపీ సుబ్రహ్మణ్యం, వరలక్ష్మి, రామాంజులు నాయుడు, గోవింద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి ట్రై సైకిల్ వితరణ



ప్రజాశక్తి-గూడూరు టౌన్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కలిశెట్టి చెంచుకష్ణయ్య మెమోరియల్ ట్రస్ట్ కొణిదల మునిగిరీష్ గూడూరు రెండో పట్టణ పరిధిలోని కోర్ట్ సెంటర్‌లో నివాసం ఉంటున్న మంగలపూరు నాగలక్ష్మి అనే దివ్యాంగురాలికి మూడు చక్రాల సైకిల్‌ను అందించారు. ఆయన మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సైన్స్ సంస్థ అయినప్పటికీ అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేవీవీ అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచునారాయణ, పురుషో త్తమరావు, రాధయ్య, కటకం శ్రీను, నక్కా గోపి, యస్.కె.సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



ప్రజాశక్తి- గూడూరు టౌన్: రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో గూడూరు రైల్వేస్టేషన్‌లో ఆదివారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. దాత హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 300 మంది ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ మయూరి శ్యామ్‌యాదవ్, రైల్వే స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వరరావు, రైల్వే హాస్పిటల్ డాక్టర్ సుందర్ కుమార్, ఆర్.పి.ఎఫ్ సి.ఐ లక్ష్మీనారాయణ, రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ అరేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సొంత ఊరిలోనే జీవనోపాధి



ప్రజాశక్తి- వరదయ్యపాలెం: లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ పంచాయతీ రాజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నరేంద్ర కుమార్ కష్ణాపురంలో విజ్ఞానకేంద్రానికి భూమిపూజ శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం సంతోషపురంలో ఆకుల ప్లేట్స్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనకాలనీల్లో పేదలు సొంత ఊరి నుంచే జీవనోపాధి పొందాలన్న ఆశయంతోనే ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు నరేంద్ర కుమార్ తెలిపారు. వరదయ్యపాలెం మండలం కాంబాక్కం ఎస్టీకాలనీ సంతోషపురంలలో నరేంద్ర కుమార్‌తో పాటు తెలంగాణ శ్రీనిధి కన్సల్టెంట్ పెనుగురి మహేష్‌తో కలిసి పర్యటించారు. గత మేనెలలో హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్ డిపీఆర్ ద్వారా రూరల్ టెక్నాలజీ పార్కులో శిక్షణ పొందిన యువత సమ్మేళనంలో పాల్గొన్నారు. అక్కడ శిక్షణ పొందిన మేరకు స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకుని సొంత గ్రామాలలోనే ఉపాధి పొందేలా యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సంతోషపురంలో లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో లీవ్ ప్లేట్స్ (ఆకులతో తయారు చేసిన ప్లేట్స్) తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. గిరిజనులు ఉపాధి పొందుతున్న మట్టి ఇటుక తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామస్తులతో చర్చించి ఉపాధి పొందుతున తీరుతెన్నులను ఆరా తీస్తూ వారితో ముచ్చటించారు. ఈకార్యక్రమంలో వరదయ్యపాలెం ఎంపీపీ భర్త దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పోలయ్య కాంభాగం, సర్పంచ్ దీపా నరేంద్ర, ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు హరి నాయుడు, లోకా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజి, ఆచార్య ఆనంద గిరిజి, సునిల్ జి, లక్ష్మి దాసాజి, అరుణ్‌జి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

షేక్ హసీనాబాకు అవార్డు



ప్రజాశక్తి- రేణిగుంట: తిరుపతి సిటీ చాంబర్ ఆర్గనైజేషన్ కమిటీ ఫర్ ఓవరాల్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ వారు ఉగాది పురస్కారాలలో భాగంగా లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డులను సోషల్ యాక్టివిటీస్ ఎడ్యుకేషన్ సర్వీసెస్‌తో నిరంతర సేవలను అందిస్తున్న వారికి అందించారు. రేణిగుంట మండలానికి చెందిన ఎంఏ జబ్బార్ ట్రస్ట్ అధినేత డాక్టర్ షేక్ ఫరీద్ బాబా సతీమణి షేక్ హసీనా భానును సోషల్ యాక్టివిటీస్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ సేవలకు గాను ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, పాలకమండలి సభ్యులు టిటిడి అశోక్‌కుమార్, డాక్టర్ రామాచార్యులు, డాక్టర్ విజయ్ కుమార్ షా, డాక్టర్ దేవదాస్ గోస్వామి, ఆధ్వర్యంలో మహతి ఆడిటోరియం వేదికపై ఘనంగా సత్కరించి మెమెంటో అందించారు. గత 25 సంవత్సరాలుగా బోధనా రంగంలో విశిష్ట సేవలను అందిస్తూ విద్యార్థులకు కోవిడ్ సమయంలో తన వంతు సహాయంగా, యాచకులకు, వద్ధులకు సేవలు అందించారు. అవార్డు గ్రహీత హసీనా భాను మాట్లాడుతూ తిరుపతి సిటీ చాంబర్స్ వారు 26వ వార్షికోత్సవం ఉగాది పురస్కారాలలో భాగంగా తమకు ఆహ్వానాన్ని అందించి గొప్ప విశిష్ట అవార్డుల గ్రహీతల సమక్షంలో సన్మానం అందుకోవడం గర్వంగా ఉందన్నారు. ఎంఏ జబ్బార్ ట్రస్ట్ అధినేత డాక్టర్ షేక్ ఫరీద్ బాబా మాట్లాడుతూ ఎంతో గొప్ప ఖ్యాతిని బాధ్యతలను పెంచే అవార్డును తమ సతీమణికి అందించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో తిరుపతి సిటీ చాంబర్ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్, కె ఎస్ వాసు వైస్ ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పోషకాహార భద్రతపై జాతీయ సదస్సు



ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం నుంచి రెండు రోజుల పాటు వ్యవసాయ పరిశోధన- పోషకాహార భద్రత అనే అంశంపై పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పి.జి. డీన్ డాక్టర్ గుత్తా రామారావు తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ డాక్టర్ కె.హేమచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొననున్న ఈ సమావేశం ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరుగుతుందని ఆయన వివరించారు. పి.జి గ్రాడ్యుయేట్ విద్యార్థుల జాతీయ సదస్సుకు జాతీయ స్థాయిలోని వివిధ పరిశోధనా కేంద్రాల శాస్త్రవేత్తలు, వివిధ రాష్ట్రాల వ్యవసాయ, అనుబంధ విశ్వవిద్యాలయాల పరిశోధక విద్యార్థులు సుమారు 500 మందికి పైగా విద్యార్థులు పాల్గొంటారని డాక్టర్ గుత్తా రామారావు తెలిపారు. సదస్సులో భాగంగా పరిశోధక విద్యార్థులు ఆహార భద్రత-పోషకాహారం కొరకు వివిధ పంటల్లో నూతన రకాల రూపకల్పన, ఆధునిక సాగు పద్ధతులు, పంటల ఆరోగ్య సంరక్షణలో విన్నూత్న మెలుకువలు, వాతావరణ మార్పులపై పరిశోధన, వాతావరణ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం పెంపు, వ్యవసాయ యాంత్రీకరణ, ఉద్యాన పంటల సాగులో నూతన సాంకేతికత అభివద్ధి, పశుపోషణలో మెలుకువలు, రైతులు సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవడంలో ఎదురవుతున్న సవాళ్లు వంటి అంశాలపై పరిశోధన పత్రాలతో వివరిస్తారని, తద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు పరిశోధన అంశాలపై లోతైన అవగాహన కలుగుతుందని, ఆహార భద్రత, పౌష్టికాహార భద్రత దిశగా వ్యవసాయ విశ్వవిద్యాలయాలయ పరిశోధనలు మరింత ముమ్మరంగా చేపట్టడానికి వీలు కలుగుతుందని తెలిపారు.

'కార్యకర్తలకు అండగా ఉంటా'



ప్రజాశక్తి-పెళ్లకూరు: టీడీపీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని.. ఎలాంటి కష్టమొచ్చినా అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు అన్నారు. ఆదివారం పెళ్ల కూరులోని టీడీపీ నాయకుడు పేరం రమేష్ నాయుడు నివాసంలో విజయభాస్కర్‌రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు పరసారత్నం, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పెళ్లకూరు తన స్వగ్రామం అని.. వ్యాపార రీత్యా శ్రీకాళ హస్తిలో స్థిర పడ్డామని, పార్టీ మారే విషయంలో మొట్ట మొదటగా అందరి అభిప్రాయం తెలుసుకోవడానికి వచ్చానన్నారు. అందరూ సహకరిస్తే పార్టీలో ఏ కార్యకర్తకు ఇబ్బంది వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాయకులు కష్ణయ్య, నాగేందర్ రెడ్డి, రాజారెడ్డి, గోపాల్ రెడ్డి, శివకుమార్, మునేష్, టీడీపీ సర్పంచులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



ప్రజాశక్తి-పెళ్లకూరు: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని.. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారుంటే స్థానిక సచివాలయాల్లో సంప్రదించాలని ఎమ్మెల్యే కలివేటి సంజీవయ్య అన్నారు. ఆదివారం పెళ్లకూరు మండలంలోని బంగారంపేట గ్రామ సచివాలయ పరిధిలోని మోదుగులపాలెం, ఊటీపూడి గ్రామాలలో ఆదివారం ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ ప్రిస్కిల్లా ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ఇప్పటివరకు ప్రతి కుటుంబం పొందిన ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, సుధాకర్, మోహన్, శ్రీనివాసులురాజు, నరేష్, భాస్కర్, అమర్నాథరెడ్డి, వీరకుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు, అన్నిశాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతిలో వైశ్య యూత్ పరిషద్ రాష్ట్ర శాఖ ప్రారంభం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాల్లో వైశ్యులలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటైన సౌత్ ఇండియా వైశ్య యూత్ పరిషద్ కార్యాలయాలను ఒకే సమయంలో ఐదు రాష్ట్రాల్లో ప్రారంభించారు. ఆంధ్ర రాష్ట్ర కార్యాలయాన్ని తిరుపతి శాంతినగర్‌లో ప్రారంభించామని ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షులుగా రాచపల్లి బాలాజీ తెలిపారు. టిటిడి పాలక మండలి సభ్యులు మురంశెట్టి రాములు ఫౌండర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారన్నారు. అలాగే కార్యదర్శిగా పెడబల్లె వికాస్, కోశాధికారిగా పుట్టా శివ ప్రసాద్ నియమితులయ్యారన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ సంస్థను ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా సప్త సూక్త పథకాన్ని అవలంభింపచేస్తామన్నారు. వైశ్యులలో రాజకీయ చైతన్యం తీసుకురావడం, సనాతన ధర్మాలను కాపాడటం, గోసేవ మొదలైన ముఖ్య లక్ష్యాలతో ముందుకెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో కర్ణాటక శాఖ కార్యదర్శి సుబ్బలక్ష్మి, ప్రసన్న , కార్తీక్, ఈశ్వర్,రాజు, మనోహర్, రాజేష్, తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ కు చెందిన వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే అందరికీ మార్గదర్శకులు





ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఉపాధ్యాయులే అందరికీ మార్గదర్శకులనీ 1987-88లో పది పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు అన్నారు. స్థానిక శ్రీకాళహస్తి బీఎంసి వరదరాజుల గుడి వీధి ఫంక్షన్ హాల్లో 1987-88లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా మరణించిన ఉపాధ్యాయులకు నివాళులు అర్పించారు. అనంతరం గురువులు వీర రాఘవులు, సత్యం, అన్సర్ ఖాన్, రామీరెడ్డి, సుగుణ, సరస్వతి బాయి, నళిని జయచంద్రలను దుశ్శాలవతో సత్కరించి, పాదపూజ చేసి జ్ఞాపికలు బహుకరించారు. వివిధ హోదాలో ఉన్న స్నేహితులు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటించారు. పూర్వ విద్యార్థి, మాజీ అపోలో డైరెక్టర్ మిద్దెల హరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహర్షి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలోని కచేరి వీధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం మహిళా విభాగం కోశాధికారి, చెంగాలమ్మ ఆలయ పాలకమండలి సభ్యురాలు మన్నెముద్దు పద్మజ నివాసం వద్ద ఆదివారం దేవల మహర్షి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవతలకు వస్త్రాలు తయారు చేయడానికి పరమశివుని పాలనేత్రం నుంచి జ్యేష్ఠ పౌర్ణమి నాడు ఉద్భవించిన దేవల మహర్షి వస్త్రాలు తయారుచేసి పరమశివుడికి అందజేశారు. యజ్ఞోపవేతం ధరించి సహజ సిద్ధ దేవ బ్రాహ్మణులుగా ఉద్భవించి దేవల మహర్షి దేవతలకు వస్త్రాలు సమర్పించడంతో దేవాంగ కుల మూల పురుషుడుగా ఆయన వంశీకులు ఇప్పటికీ అనేక గోత్రనామాలతో విశ్వవ్యాప్తంగా విరాజిల్లుతున్నారు. జ్యేష్ఠ పౌర్ణమి రోజున ప్రత్యేకతను పురస్కరించుకొని వస్త్ర నిర్మాత అయిన దేవల మహర్షి ఆశీస్సుల కోసం ఆదివారం దేశవ్యాప్తంగా అనేక చోట్ల వస్త్ర దానం చేయడం దేవాంగులకు ఆనవాయితీ. రాష్ట్ర దేవాంగ సంఘం ఉపాధ్యక్షులు మన్నెముద్దు శ్రీనివాసులుతో పాటు దేవాంగ సమాజ ప్రతినిధులు నిర్మల, పత్వి వెంకటేశ్వర్లు, గుత్తి త్యాగరాజు, నాప కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై శ్రీవారి రాజసం





ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి స్వామివారు విశేషమైన గరుడ వాహనంపై భక్తులకు దర్శమిచ్చారు. బ్రహ్మోత్సవాలలో గరుడ వాహనోత్సవం అతి ముఖ్యమైనది. గరుడుని సేవాదక్షథం, మాతభక్తి, ప్రభుభక్తి, సత్యనిష్ఠ, నిష్కళంకత, ఉపకారగుణం సమాజానికి స్ఫూర్తిదాయకాలు. గరుడ వాహనంపై ఉన్న స్వామివారిని దర్శిస్తే మోక్షం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. ఇందుకే గరుడసేవకు ఎనలేని విశిష్టత ఏర్పడింది. వాహన సేవలో జేఈవో వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డెప్యూటీ ఈఓ గోవింద రాజన్, విజివో మనోహర్, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన తెప్పోత్సవాలు

ప్రజాశక్తి-తిరుచానూరు: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాల్లో ఆదివారం శ్రీ పద్మావతి అమ్మవారు తెప్పపై విహరించి భక్తులను కటాక్షించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, సహస్ర నామార్చన, నిత్యార్చన నిర్వహించారు. మధ్యాహ్నం పద్మ పుష్కరిణి వద్ద గల నీరాడ మండపంలో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. రాత్రి తెప్పోత్సవం వైభవంగా జరిగింది. గరుడ వాహన సేవతో అమ్మవారి తెప్పోత్సవాలు కన్నుల పండువగా ముగిశాయి. తెప్పోత్సవాల్లో ఏవీఎస్‌ఓ శైలేంద్ర బాబు ఏఈవో రమేష్, సూపర్డెంట్ శేషగిరి, ఆగమ సలహాదారు శ్రీనివా స్చార్యులు, ఆలయ అర్చకులు బాబు స్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, అశోక్, గణేష్, సుభాష్ పాల్గొన్నారు.

చెంగాలమ్మ అమ్మవారి పుట్టింటికి ముడుపు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలో పవిత్ర కాలంగి నది ఒడ్డున వెలసి ఉన్న చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఉత్సవాలు జరిగే సందర్భాల్లో మొదటగా అమ్మవారి పుట్టినిల్లు గొల్లల ములువు నుండి పసుపు కుంకుమ, పుట్టింటి సారె ఇవ్వడం ఆనవాయితీ. పుట్టినింటి నుండి సారె అమ్మవారికి వచ్చిన అనంతరం ఏ కార్యక్రమమైనా దేవస్థానంలో నిర్వహిస్తారు. ఈనెల 8 నుండి 14వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారి దేవస్థానం నుంచి అమ్మవారి పుట్టింటికి ముడుపు చేరింది. ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదన శర్మ ముడుపును స్వర్గీయ వేనాటి కుమారస్వామి కుటుంబ సభ్యులకు, గ్రామస్థులకు అందించారు.

అమ్మణ్ణి సన్నిధిలో అఖండ జ్యోతి

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో ఈ నెల 8 వ తేదీ నుండి ప్రారంభం కానున్న తిరునాళ్లలో భాగంగా ఆదివారం అఖండ జ్యోతిని వెలిగించారు. ముందుగా ఆలయంలో అమ్మణ్ణి ఎదుట అఖండ జ్యోతికి వేదపండితులచే పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ల శ్రీనివాసులురెడ్డి చేతులు మీదుగా పూజలు జరిపించారు.

పాడి పశువుల పెంపకంపై శిక్షణ

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలోని నిరంతర పశువిద్య సమాచార కేంద్రం ఆధ్వర్యంలో సేవ్ ది చైల్డ్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో ' పాడి పశువుల పెంపకంలో మెళకువలు విలువ ఆధారిత పాల పదార్థాల తయారీ అనే అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ సుజాత, శాస్త్రవేత్తలు డాక్టర్ జి. గంగరాజు, డాక్టర్ బి. విజయ గీత మాట్లాడుతూ పాడి పశువులకు సాధారణంగా వచ్చే వివిధ రకాల వ్యాధులు, బ్యాక్టీరియా, వైరస్ లకు సంబంధించి వ్యాధులను సకాలంలో గుర్తించాలన్నారు. గాలికుంటు వ్యాధి, గొంతు నొప్పి వ్యాధి, ఆంత్రాక్స్ మొదలైన వ్యాధుల వ్యాప్తి నివారణ చికిత్స విధానాల గురించి వివరించారు. పాడి రైతులు పశువుల పెంపకంలో పాటించాల్సిన జాగ్రత్తలు, పాడి పశువుల పోషనకు వివిధ రకాల పశుగ్రాసాలని ఏ విధంగా సాగు చేసుకోవచ్చు వివరించారు. కార్యక్రమంలో శిక్షణ అధికారులు, అధ్యాపకులు, రైతులు పాల్గొన్నారు.